"మధురమైన పిల్లలూ - బికారి నుండి రాకుమారునిగా అయ్యేందుకు ఆధారము పవిత్రత, పవిత్రముగా అవ్వడము ద్వారానే పవిత్ర ప్రపంచము యొక్క రాజ్యాధికారము లభిస్తుంది"

ప్రశ్న:- ఈ పాఠశాలలోని ఏ పాఠము మిమ్మల్ని మనుష్యుల నుండి దేవతలుగా తయారుచేస్తుంది?

జవాబు:- మీరు ఈ పాఠశాలలో ప్రతిరోజు ఇదే పాఠాన్ని చదువుతారు, అదేమిటంటే - నేను శరీరాన్ని కాదు, ఆత్మను. ఆత్మాభిమానులుగా అవ్వడముతోనే మీరు మనుష్యుల నుండి దేవతలుగా, నరుని నుండి నారాయణునిగా అవుతారు. ఈ సమయములో మనుష్యమాత్రులందరూ పూజారులుగా అనగా పతితులుగా, దేహాభిమానులుగా ఉన్నారు, అందుకే పతిత-పావనుడైన తండ్రిని పిలుస్తూ ఉంటారు.

పాట:- ఆకాశ సింహాసనాన్ని వదిలి రండి...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. పతితము నుండి పావనముగా అయ్యేందుకు జ్ఞానము మరియు యోగములో దృఢముగా ఉండాలి. ఆత్మలో ఏదైతే మాలిన్యము చేరిందో, దానిని స్మృతి యొక్క కృషితో తొలగించుకోవాలి.
2. బ్రహ్మా ముఖవంశావళి బ్రాహ్మణులైన మేము పిలక వంటి వారము, ఈ నషాలో ఉండాలి. బ్రాహ్మణులే వారసత్వానికి అధికారులు ఎందుకంటే వారు శివబాబాకు మనవలు.

వరదానము:- తమ శక్తిశాలి వృత్తి ద్వారా పతిత వాయుమండలాన్ని పరివర్తన చేసే మాస్టర్ పతిత-పావని భవ

ఎటువంటి వాయుమండలము ఉన్నా కానీ స్వయము యొక్క శక్తిశాలి వృత్తి, వాయుమండలాన్ని పరివర్తన చేయగలదు. వాయుమండలము వికారీగా ఉన్నా కానీ స్వయము యొక్క వృత్తి నిర్వికారిగా ఉండాలి. ఎవరైతే పతితులను పావనముగా తయారుచేస్తారో, వారు పతిత వాయుమండలానికి వశీభూతులు అవ్వలేరు. మాస్టర్ పతిత-పావనులుగా అయి స్వయము యొక్క శక్తిశాలి వృత్తి ద్వారా అపవిత్రమైన లేక బలహీనమైన వాయుమండలాన్ని తొలగించండి, అంతేకానీ దానిని వర్ణన చేసి వాయుమండలాన్ని తయారుచేయకండి. బలహీనమైన లేక పతిత వాయుమండలాన్ని వర్ణన చేయడము కూడా పాపమే.

స్లోగన్:- ఇప్పుడు ధరణిలో పరమాత్మ పరిచయమనే బీజాన్ని వేసినట్లయితే ప్రత్యక్షత జరుగుతుంది.

అవ్యక్త ప్రేరణలు

జ్వాలా స్వరూప స్థితిలో ఉంటూ శక్తిశాలి స్మృతిని అనుభవము చేయండి

యోగము అనగా శాంతి శక్తి. ఈ శాంతి శక్తి చాలా సహజముగా స్వయాన్ని మరియు ఇతరులను పరివర్తన చేస్తుంది, దీని ద్వారా వ్యక్తులు కూడా పరివర్తన అవుతారు మరియు ప్రకృతి కూడా పరివర్తన అవుతుంది. వ్యక్తులకైతే నోటి ద్వారా కోర్సు చేయిస్తారు కానీ ప్రకృతిని పరివర్తన చేయడానికి శాంతి శక్తి అనగా యోగబలమే కావాలి. యోగములో ఎప్పుడైతే ఇతర సంకల్పాలన్నీ శాంతిస్తాయో, "బాబా మరియు నేను" అన్న ఈ ఒక్క సంకల్పమే ఉంటుందో, దీనినే శక్తిశాలి యోగము అని అంటారు. బాబా మిలనము యొక్క అనుభూతి తప్ప మిగిలిన సంకల్పాలన్నీ ఇమిడిపోవాలి, అప్పుడు జ్వాలా రూపపు స్మృతి అని అంటారు, దాని ద్వారా పరివర్తన జరుగుతుంది.

"మధురమైన పిల్లలూ - ఇప్పటివరకు మీరు చెప్పుడు మాటల అనుసారముగా నడుచుకుంటూ వచ్చారు, ఇప్పుడు తండ్రి మీకు డైరెక్టుగా వినిపించి తమ సమానముగా నాలెడ్జ్‌ఫుల్‌గా తయారుచేస్తారు"

ప్రశ్న:- మంచి పురుషార్థీ పిల్లల గుర్తులేమిటి మరియు వారి అవస్థకు కల గాయనమేమిటి?

జవాబు:- మంచి పురుషార్థీ పిల్లలు - తల్లి, తండ్రిని పూర్తిగా అనుసరిస్తారు. తమ జీవితముపై తామే దయ చూపించుకుంటారు. పూర్తి అటెన్షన్ పెడతారు. కొద్ది సమయాన్ని అయినా తీసి తండ్రి స్మృతిలో తప్పకుండా కూర్చుంటారు. అచంచలమైన అవస్థ, స్థిరమైన అవస్థ అని వారి అవస్థకే గాయనముంది. వారినే మహావీరులని అంటారు.

పాట:- భోళానాథుని కన్నా అతీతమైనవారు లేరు...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఆత్మిక చదువును చదువుకుని, సత్యమైన సంపాదనను చేసుకోవాలి మరియు చేయించాలి. ఇంటికి వెళ్ళాలనే సందేశాన్ని అందరికీ ఇవ్వాలి. ఇప్పుడు ఎటువంటి వికర్మలు చేయకూడదు.
2. ఉదయాన్నే లేచి ప్రేమగా తండ్రిని స్మృతి చేయాలి. చిన్న-చిన్న విషయాలలో ముట్టుకుంటే ముడుచుకుపోయేవారిగా అవ్వకూడదు. అవస్థను అచంచలముగా, స్థిరముగా తయారుచేసుకోవాలి.

వరదానము:- జ్ఞానము యొక్క లైట్-మైట్ (ప్రకాశము మరియు శక్తి) ద్వారా తమ భాగ్యాన్ని మేలుకొలుపుకునే సదా సఫలతామూర్త భవ

ఏ పిల్లలైతే జ్ఞానము యొక్క లైట్-మైట్ ద్వారా ఆదిమధ్యాంతాలను తెలుసుకుని పురుషార్థము చేస్తారో, వారికి సఫలత తప్పకుండా ప్రాప్తిస్తుంది. సఫలత ప్రాప్తించడము కూడా భాగ్యానికి గుర్తు. నాలెడ్జ్‌ఫుల్‌గా (జ్ఞాన సంపన్నులుగా) అవ్వడమే భాగ్యాన్ని మేలుకొలుపుకునేందుకు సాధనము. జ్ఞానము అంటే కేవలం రచయిత మరియు రచనల జ్ఞానమే కాదు, కానీ నాలెడ్జ్‌ఫుల్ అనగా ప్రతి సంకల్పము, ప్రతి మాట మరియు ప్రతి కర్మలో జ్ఞాన స్వరూపులుగా ఉండాలి, అప్పుడు సఫలతామూర్తులుగా అవుతారు. ఒకవేళ పురుషార్థము యథార్థముగా ఉన్నా కూడా సఫలత కనిపించడము లేదంటే - దానిని అసఫలతగా భావించకూడదు, దానిని పరిపక్వతకు సాధనముగా భావించాలి.

స్లోగన్:- అతీతముగా అయి కర్మేంద్రియాలతో కర్మలు చేయించినట్లయితే కర్మాతీత స్థితిని సహజముగా అనుభవం చేయగలుగుతారు.

అవ్యక్త ప్రేరణలు

జ్వాలా స్వరూప స్థితిలో ఉంటూ శక్తిశాలి స్మృతిని అనుభవము చేయండి

యోగములో కూర్చున్నప్పుడు ఇముడ్చుకునే శక్తిని సెకండులో ఉపయోగించండి. సేవకు సంబంధించిన సంకల్పాలు కూడా ఇమిడిపోవాలి. ఎంతటి శక్తి ఉండాలంటే స్టాప్ అని అనగానే స్టాప్ అయిపోవాలి. ఫుల్ బ్రేక్ పడాలి, లూజ్ బ్రేక్ కాదు. ఒకవేళ ఒక్క సెకెండుకు బదులుగా ఎక్కువ సమయము పట్టినట్లయితే ఇముడ్చుకునే శక్తి బలహీనముగా ఉంది అని అంటారు.

"మధురమైన పిల్లలూ - ఇప్పుడు మీరు కొత్త ప్రపంచములోకి వెళ్ళాలి, ఈ దుఃఖపు రోజులు పూర్తి అవుతున్నాయి, అందుకే పాత గతించిపోయిన విషయాలను మర్చిపోండి"

ప్రశ్న:- కర్మయోగీ పిల్లలైన మీరు ఏ అభ్యాసాన్ని నిరంతరము చేయాలి?

జవాబు:- ఇప్పుడిప్పుడే శరీర నిర్వహణార్థము దేహములోకి రావాలి మరియు ఇప్పుడిప్పుడే దేహీ-అభిమానులుగా అవ్వాలి. దేహము స్మృతి లేకుండా కర్మలైతే జరగవు, అందుకే ఈ అభ్యాసము చేయాలి - కర్మ చేసేటప్పుడు దేహము యొక్క స్మృతిలో ఉండండి, మళ్ళీ దేహీ-అభిమానులుగా అయిపోండి. ఇటువంటి అభ్యాసాన్ని పిల్లలైన మీరు తప్ప ప్రపంచములో ఇంకెవ్వరూ చేయలేరు.

పాట:- మేలుకోండి ప్రేయసులారా మేలుకోండి...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. జ్ఞాన-యోగాల పట్ల పూర్తి అటెన్షన్ పెట్టాలి. వినే సమయములో చాలా శాంతిగా, ఏకాగ్రచిత్తులై కూర్చోవాలి. కర్మయోగులుగా కూడా అవ్వాలి.
2. తండ్రి ఏదైతే ఇంటి మార్గాన్ని తెలియజేసారో, అది అందరికీ తెలియజేయాలి. స్వదర్శన చక్రధారులుగా అవ్వడముతో పాటుగా జ్ఞాన శంఖాన్ని కూడా మ్రోగించాలి.

వరదానము:- మహాన్ మరియు మెహమాన్ (అతిథి) - రెండు స్మృతుల ద్వారా సర్వ ఆకర్షణల నుండి ముక్తులుగా అయ్యే ఉపరామ మరియు సాక్షీ భవ

ఉపరామ మరియు సాక్షీ అవస్థను తయారుచేసుకునేందుకు రెండు విషయాలు పట్ల ధ్యాస ఉండాలి - ఒకటేమో ఆత్మనైన నేను మహాన్ ఆత్మను, రెండవది - ఆత్మనైన నేను ఇప్పుడు ఈ పాత సృష్టిలో మరియు ఈ పాత శరీరములో అతిథిని. ఈ స్మృతిలో ఉండటము ద్వారా స్వతహాగా మరియు సహజముగానే సర్వ బలహీనతలు మరియు మోహముతో కూడిన ఆకర్షణలు సమాప్తమైపోతాయి. మహాన్‌గా భావించడము ద్వారా సాధారణ కర్మలు లేక సంకల్పాలు ఏవైతే సంస్కారాలకు వశమై జరుగుతాయో, అవి పరివర్తన అయిపోతాయి. మహాన్‌గా మరియు అతిథిగా భావిస్తూ నడుచుకోవడము ద్వారా మహిమా యోగ్యులుగా కూడా అవుతారు.

స్లోగన్:- సర్వుల శుభభావన మరియు సహయోగపు బిందువుల ద్వారా పెద్ద కార్యము కూడా సహజమైపోతుంది.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

జ్వాలా స్వరూప స్థితిలో ఉంటూ శక్తిశాలి స్మృతిని అనుభవము చేయండి

శక్తిశాలి మనసుకు గుర్తు - సెకండులో ఎక్కడికి కావాలంటే అక్కడికి చేరుకోవాలి. మనసుకు ఎగరటము వచ్చినప్పుడు, ప్రాక్టీస్ ఉన్నప్పుడు సెకండులో ఎక్కడికి కావాలంటే అక్కడికి చేరుకోగలదు. ఇప్పుడిప్పుడే సాకార వతనములోకి, ఇప్పుడిప్పుడే పరంధామానికి, సెకెండులో చేరుకునేంత తీవ్ర వేగము ఉండాలి - ఇప్పుడు ఈ అభ్యాసాన్నే పెంచండి, అప్పుడు స్మృతి శక్తిశాలిగా అవుతుంది.

"మధురమైన పిల్లలూ - మీరు తండ్రి సమానంగా సత్యాతి-సత్యమైన సందేశకులుగా అనగా మెసెంజర్లుగా అవ్వాలి, అందరికీ ఇంటికి వెళ్ళాలనే మెసేజ్ ను ఇవ్వాలి"

ప్రశ్న:- ఈ రోజుల్లో మనుష్యుల బుద్ధి రోజంతా ఎటువైపు భ్రమిస్తూ ఉంటుంది?

జవాబు:- ఫ్యాషన్ల వైపు. మనుష్యులను ఆకర్షించేందుకు అనేక రకాల ఫ్యాషన్లు చేసుకుంటారు. ఈ ఫ్యాషన్లను సినిమాల నుండే నేర్చుకున్నారు. పార్వతి దేవి కూడా ఇలా ఫ్యాషన్ చేసుకునేవారని, కేశాలంకరణ చేసుకునేవారని భావిస్తారు. బాబా అంటారు - పిల్లలైన మీరు ఈ పతిత ప్రపంచంలో ఫ్యాషన్లు చేసుకోకూడదు. మిమ్మల్ని నేను ఎటువంటి ప్రపంచంలోకి తీసుకువెళ్తానంటే అక్కడ సహజ సౌందర్యము ఉంటుంది. ఫ్యాషన్ల అవసరముండదు.

పాట:- నీవే తల్లివి, తండ్రివి...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. కర్మ, అకర్మ మరియు వికర్మల గతిని తెలుసుకొని శ్రేష్ఠ కర్మలు చేయాలి. జ్ఞాన దానము చేసి ధర్మాత్ములుగా అవ్వాలి.
2. ఇది వానప్రస్థ అవస్థ - ఈ అంతిమ ఘడియలలో పావనంగా అయి పావన ప్రపంచంలోకి వెళ్ళాలి. పావనంగా అవ్వాలనే మెసేజ్‌ను అందరికీ ఇవ్వాలి.

వరదానము:- పాస్ విత్ ఆనర్‌గా అయ్యేందుకు సర్వుల ద్వారా సంతుష్టత అనే పాస్‌పోర్టును ప్రాప్తి చేసుకునే సంతుష్టమణి భవ

ఏ పిల్లలైతే తమతో తాము, తమ పురుషార్థము మరియు సేవతో, బ్రాహ్మణ పరివారపు సంపర్కంతో సదా సంతుష్టంగా ఉంటారో, వారినే సంతుష్టమణులు అని అంటారు. సర్వాత్మల సంపర్కంలో స్వయాన్ని సంతుష్టంగా ఉంచుకోవడము మరియు సర్వులను సంతుష్టపర్చడంలో ఎవరైతే విజయులుగా అవుతారో, వారే విజయమాలలోకి వస్తారు. పాస్ విత్ ఆనర్‌గా అయ్యేందుకు సర్వుల ద్వారా సంతుష్టత అనే పాస్‌పోర్టు లభించాలి. ఈ పాస్‌పోర్టును తీసుకునేందుకు కేవలం సహన శక్తిని మరియు ఇముడ్చుకునే శక్తిని ధారణ చేయండి.

స్లోగన్:- దయార్ద్ర హృదయులుగా అయి సేవ ద్వారా నిరాశ మరియు అలసట చెందిన ఆత్మలకు ఆధారాన్ని అందించండి.

అవ్యక్త ప్రేరణలు

జ్వాలా స్వరూప స్థితిలో ఉంటూ శక్తిశాలి స్మృతిని అనుభవము చేయండి

శక్తిశాలి స్మృతి కొరకు సత్యమైన హృదయము కల ప్రేమ కావాలి. సత్యమైన హృదయము కలవారు సెకండులో బిందువుగా అయ్యి బిందు స్వరూపుడైన తండ్రిని స్మృతి చెయ్యగలరు. సత్యమైన హృదయము కలవారు సత్యమైన సాహేబ్‌ను సంతోషపరిచిన కారణంగా, బాబా యొక్క విశేషమైన ఆశీర్వాదాలను ప్రాప్తి చేసుకుంటారు, తద్వారా సహజంగానే ఒకే సంకల్పములో స్థితులై జ్వాలా రూపపు స్మృతిని అనుభవము చెయ్యగలరు, శక్తిశాలి వైబ్రేషన్లను వ్యాపింపజెయ్యగలరు. సత్యత శక్తి కారణంగా బుద్ధి కూడా సమయానికి యుక్తియుక్తంగా, యథార్థ కార్యాన్ని చేయిస్తుంది, ఎటువంటి తప్పుడు కార్యము జరగదు.

"మధురమైన పిల్లలూ - ఈ మహాభారత యుద్ధంలో పాత వృక్షము సమాప్తమవ్వనున్నది అందుకే యుద్ధానికి ముందే తండ్రి నుండి పూర్తి-పూర్తి వారసత్వాన్ని తీసుకోండి"

ప్రశ్న:- బాబాకు మాతల సంగఠన కావాలి కానీ ఆ సంగఠన యొక్క విశేషత ఏమై ఉండాలి?

జవాబు:- ఎటువంటి సంగఠన ఉండాలంటే, దేహీ-అభిమానులుగా ఉండేందుకు పూర్తి-పూర్తి పురుషార్థము చేయాలి, మేము పావనంగా అయి పావన ప్రపంచాన్ని తయారుచేయాలి అనే పక్కా నషా వారికి ఉండాలి. పతితముగా అవ్వకూడదు. నష్టోమోహా గ్రూప్ అయి ఉండాలి, అప్పుడు ఏదైనా అద్భుతం చేసి చూపించగలరు. ఎవరి పట్ల మోహము ఉండకూడదు. మోహమనే బంధము చాలా నష్టపరుస్తుంది.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఈ పాత శరీరంలో ఉంటూ చదువు చదువుకొని, 21 జన్మల కొరకు సంపాదించుకోవాలి, అందుకే దీనిని సంభాళించుకోవాలి. అంతేకానీ దీని పట్ల మోహము ఉంచుకోకూడదు.
2. ఎటువంటి అభ్యాసము చేయాలంటే అంతిమ సమయంలో ఒక్క శివబాబా గుర్తుండాలి. ఇతర ఏ చింతనలోకి వెళ్ళకూడదు, తమ కళ్యాణము చేసుకోవాలి.

వరదానము:- మాస్టర్ నాలెడ్జ్‌ఫుల్‌గా అయి తెలియనితనాన్ని సమాప్తం చేసే జ్ఞాన స్వరూప, యోగయుక్త భవ

మాస్టర్ నాలెడ్జ్‌ఫుల్‌గా అయ్యేవారిలో ఏ రకమైన తెలియనితనమూ ఉండదు, వారు ఈ విషయము గురించి - మాకు తెలియదు అని అంటూ తమను తాము విడిపించుకోలేరు. జ్ఞాన స్వరూపులైన పిల్లలలో ఏ విధమైన అజ్ఞానము ఉండదు మరియు ఎవరైతే యోగయుక్తులు ఉన్నారో, వారికి మొదటి నుండే అన్నీ తెలిసినట్లుగా అనుభవమవుతుంది. మాయ యొక్క ఆకర్షణలు తక్కువేమీ కాదని, మాయ కూడా చాలా శోభాయమానంగా ఉంటుందని వారికి తెలుసు, కావున దాని నుండి జాగ్రత్తగా ఉండాలి, ఎవరైతే అన్ని రూపాలలోనూ మాయకు చెందిన జ్ఞానాన్ని అర్థము చేసుకుంటారో, వారు ఓటమిని పొందడము అసంభవము.

స్లోగన్:- ఎవరైతే సదా ప్రసన్నచిత్తులుగా ఉంటారో, వారు ఎప్పుడూ ప్రశ్నచిత్తులుగా అవ్వలేరు.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

జ్వాలా స్వరూప స్థితిలో ఉంటూ శక్తిశాలి స్మృతిని అనుభవము చేయండి

యోగములో సదా లైట్‌హౌస్ మరియు మైట్‌హౌస్ స్థితిని అనుభవము చేయండి. జ్ఞానము లైట్ మరియు యోగము మైట్. జ్ఞానము మరియు యోగము - రెండు శక్తులూ లైట్ మరియు మైట్ సంపన్నంగా ఉండాలి, అటువంటివారిని మాస్టర్ సర్వశక్తివంతులు అని అంటారు. ఇటువంటి శక్తిశాలి ఆత్మలు ఎటువంటి పరిస్థితినైనా సెకండులో దాటివేస్తారు. సమయము పట్టదు.

25-07-26 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీరు ఇక్కడకు మీ శరీర సహితముగా మొత్తం ప్రపంచము వారందరి శరీరాలను కల్పతరువుగా చేయడానికి వచ్చారు, స్మృతి ద్వారానే శరీరము కల్పతరువుగా తయారవుతుంది"

ప్రశ్న:- నరకవాసుల నుండి స్వర్గవాసులుగా అయ్యే విధి ఏమిటి? ఇప్పుడు పిల్లలైన మీకు ప్రాణదానము లభిస్తుంది, అది ఎలా?

జవాబు:- నరకవాసుల నుండి స్వర్గవాసులుగా అయ్యేందుకు తప్పకుండా మరణించవలసి ఉంటుంది. తండ్రి అంటారు - మీ అందరికీ మృత్యువు ఇచ్చేందుకు నేను వచ్చాను. మీ ఈ దేహాలను సమాప్తం చేయించి మిగిలిన ఆత్మలను తీసుకువెళ్తాను, ఇదే సత్యమైన ప్రాణదానము. దీని కొరకు ఈ మహాభారత యుద్ధము జరుగుతుంది, ఇందులో అందరి వినాశనము జరుగుతుంది. తర్వాత ఆత్మలు పావనంగా అయి తిరిగి ఇంటికి వెళ్తాయి, ఆ తర్వాత స్వర్గములోకి వస్తాయి.

పాట:- మాతా ఓ మాతా...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. జ్ఞాన సాగరునిలో జ్ఞాన స్నానము చేసి స్వయాన్ని పావనంగా తయారుచేసుకోవాలి. మిత్ర-సంబంధీకులతో ఉంటూ నాకైతే ఒక్క శివబాబా తప్ప ఇతరులెవ్వరూ లేరని బుద్ధిలో ఉండాలి.
2. విష్ణుపురిలోకి వెళ్ళేందుకు పక్కా వైష్ణవులుగా అనగా పవిత్రంగా అవ్వాలి. నరకములో జీవిస్తూ మరణించి బుద్ధి యోగాన్ని స్వర్గముతో జోడించాలి.

వరదానము:- ఒకే లగనము, ఒకే విశ్వాసము, ఏకరస అవస్థ ద్వారా సదా నిర్విఘ్నంగా అయ్యే నివారణ స్వరూప భవ

సదా ఒక్క తండ్రి యొక్క లగనము, బాబా కర్తవ్యము యొక్క లగనములో ఎలా మగ్నమై ఉండండి అంటే అసలు ప్రపంచంలో ఏదైనా వస్తువు ఉంది లేక ఎవరైనా వ్యక్తులు ఉన్నారు అన్నది అనుభవమే అవ్వకూడదు. ఇలా ఒకే లగనము, ఒకే విశ్వాసంలో, ఏకరస అవస్థలో ఉండే పిల్లలు, సదా నిర్విఘ్నంగా అయి పైకి ఎక్కే కళను అనుభవము చేసుకుంటారు. వారు కారణాన్ని పరివర్తన చేసి దానిని నివారణ రూపంగా చేసేస్తారు. కారణాన్ని చూసి బలహీనంగా అవ్వరు, నివారణ స్వరూపులుగా అవుతారు.

స్లోగన్:- ప్రశంస ఆధారంగా ప్రసన్నత అల్పకాలికంగానే ఉంటుంది.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

జ్వాలా స్వరూప స్థితిలో ఉంటూ శక్తిశాలి స్మృతిని అనుభవము చేయండి

జ్వాలా స్వరూపపు స్థితిని అనుభవము చేయడానికి నిరంతర స్మృతి అనే జ్వాల ప్రజ్వలితమై ఉండాలి. ఇందుకు సహజమైన విధి - సదా స్వయాన్ని "సారథి" గా మరియు "సాక్షి" గా భావించుకుని నడవండి. ఆత్మ ఈ రథానికి సారథి - ఈ స్మృతి స్వతహాగానే ఈ రథము (దేహము) నుండి మరియు ఏ విధమైన దేహభానము నుండైనా అతీతముగా చేస్తుంది. స్వయాన్ని సారథిగా భావించటం ద్వారా అన్ని కర్మేంద్రియాలు మీ కంట్రోల్ లో ఉంటాయి. సూక్ష్మ శక్తులైన "మనసు-బుద్ధి-సంస్కారాలు" కూడా ఆర్డర్ అనుసారంగా ఉంటాయి.

26-07-26 ప్రాతఃమురళి ఓంశాంతి "అవ్యక్తబాప్‌దాదా" రివైజ్-02-02-2011 మధువనం

"తమ భాగ్యాన్ని మరియు ప్రాప్తులను స్మృతిలో పెట్టుకుని
సదా హర్షితంగా మరియు సంతుష్టంగా ఉండండి,
దృష్టి, వృత్తి మరియు ప్రవృత్తి ద్వారా సంతుష్టతను అనుభవము చేయించండి"

- ఈరోజు బాప్‌దాదా పిల్లలు ప్రతి ఒక్కరి మస్తకంలో భాగ్య రేఖలను చూస్తున్నారు.
- మీ భాగ్యంలో మైమరచిపోండి. పొందాల్సినదంతా పొందేసాము. ఈ భాగ్యాన్ని ఎంతగా స్మృతిలోకి తెచ్చుకుంటూ ఉంటారో అంతగా హర్షితంగా ఉంటారు. వారి దృష్టి, వారి వృత్తి మరియు వారి ప్రవృత్తి ద్వారా సదా సంతుష్ట ఆత్మగా అయ్యి స్వయము కూడా సంతుష్టంగా ఉంటారు మరియు ఇతరులను కూడా సంతుష్టంగా చేస్తారు.
- మనసు, బుద్ధి, సంస్కారాలపై పూర్తిగా అధికారము ఉండాలి, అలా ఉండటాన్ని స్వరాజ్యాధికారము అని అంటారు. ఏది ఆర్డరు చేస్తే, దాని అనుసారంగా ఇవి కార్యము చెయ్యడానికి నిమిత్తంగా ఉన్నాయి. కానీ దీని కొరకు నడుస్తూ-తిరుగుతూ కార్యము చేస్తూ యజమానత్వపు నషా ఉండాలి. నిశ్చయము మరియు నషా.
- బాప్‌దాదా విశేషంగా పిల్లలకు విశేషమైన కానుకను ఇస్తున్నారు - పిల్లలూ, నేను సదా మీకు తోడుగా ఉన్నాను. బాబా అని అనగానే తండ్రి పిల్లల కోసం సదా హాజరై ఉంటారు. ఎక్కడైతే భగవంతుడు తోడుగా ఉంటారో, అక్కడ విజయులుగా అవ్వడము ఏమంత కష్టము.
- ప్రతిరోజూ అమృతవేళ స్వమానంలో ఉండటంతో పాటు ఏదైనా ఒక సంస్కారంపై అటెన్షన్ పెట్టండి, ఈరోజున ఫలానా సంస్కారంపై విశేషమైన అటెన్షన్ పెట్టాలి, మళ్ళీ రాత్రి పడుకునే ముందు బాప్‌దాదాకు తమ రోజంతటి చార్టును ఇచ్చేటప్పుడు ఆ సమయంలో ఆ సంస్కారము యొక్క రిజల్టును విశేషంగా వినిపించండి, అప్పుడు విశేషమైన అటెన్షన్ ఉంటుంది.

వరదానము:- శక్తి రూపపు స్మృతి ద్వారా పతిత సంస్కారాలను నాశనము చేసే
కాళీ రూప భవ

నేను సర్వ శస్త్రధారీ శక్తిని, పతితపావని అయిన నాపై ఏ పతిత ఆత్మ దృష్టి రూపీ నీడ కూడా పడలేదు అన్న మీ స్వరూపము సదా స్మృతిలో ఉండాలి. పతిత ఆత్మలకు పతిత సంకల్పాలు కూడా నడవకూడదు - మీ బ్రేక్ అంత శక్తిశాలిగా ఉండాలి. ఒకవేళ ఎవరైనా పతిత ఆత్మ యొక్క ప్రభావము పడింది అంటే దాని అర్థం మీరు ప్రభావశాలిగా లేనట్లే. ఎవరైతే స్వయము సంహారులుగా ఉన్నారో వారు ఎప్పుడూ ఎవరిచేతిలో బలి అవ్వలేరు. కావున ఎటువంటి కాళీ రూపంగా అవ్వాలంటే ఎవరైనా మీ ముందు అటువంటి సంకల్పాలను చేసినా వారి సంకల్పాలు కూడా మూర్ఛితమైపోవాలి.

స్లోగన్:- రాయల్ రూపపు కోరికల యొక్క స్వరూపము పేరు, ప్రతిష్ఠ మరియు గౌరవము.

అవ్యక్త ప్రేరణలు

జ్వాలా స్వరూప స్థితిలో ఉంటూ శక్తిశాలి స్మృతిని అనుభవము చేయండి

సారథి అనగా ఆత్మాభిమాని ఎందుకంటే ఆత్మయే సారథి. బ్రహ్మాబాబా ఈ విధి ద్వారా నంబర్ వన్ యొక్క సిద్ధిని ప్రాప్తి చేసుకున్నారు. కావున ఫాలో ఫాదర్. ఎలా అయితే బాబా దేహాన్ని అధీనము చేసుకుని ప్రవేశిస్తారో అనగా సారథిగా అవుతారు, దేహానికి అధీనమవ్వరు, అందుకే అతీతముగా మరియు ప్రియముగా ఉన్నారు. అలాగే బ్రాహ్మణ ఆత్మలైన మీరు కూడా బాబా సమానంగా సారథి స్థితిలో ఉండండి. సారథి స్వతహాగానే సాక్షిగా అయ్యి ఏదైనా చేస్తారు, చూస్తారు, వింటారు మరియు మిగిలినవన్నీ చేస్తూ కూడా మాయ యొక్క కర్మల ప్రభావము నుండి నిర్లిప్తంగా ఉంటారు.